❖•❖•❖ 60 ❖•❖•❖

# సమాధిని చూడుము

*"యేసు శిష్యుడుగానున్న, అరిమతయియ యోసేపు అను ఒక ధనవంతుడు సాయంకాలమైనప్పుడు వచ్చి, పిలాతు నొద్దకు వెళ్లి, యేసు దేహమును తనకిమ్మని అడుగగా, పిలాతు దానిని అతనికప్పగింప నాజ్ఞాపించెను. యోసేపు ఆ దేహమును తీసికొని శుభ్రమైన నారబట్టతో చుట్టి తాను రాతిలో తొలిపించుకొనిన క్రొత్త సమాధిలో, దానిని ఉంచి, సమాధి ద్వారమునకు పెద్దరాయి పొర్లించి వెళ్లిపోయెను. మగ్దలేనే మరియయు, వేరొక మరియయు, అక్కడనే సమాధికి ఎదురుగా కూర్చొండి యుండిరి" (మత్తయి 27:57-61).*

యుగాలన్నిటిలోను అతి గొప్పదై యుండిన సంఘటన ఇప్పుడు సంభవించింది. యేసు దేవుని కుమారుడు, సిలువవేయబడి చనిపోయిన తరువాత పాతిపెట్టబడ్డాడు.

యేసు తోటలో పట్టబడుట, సుడిగాలి వలె వేగవంతంగా తీర్పు తీర్చబడుట, చిత్రహింసలతో సిలువవేయబడి మరణించుట, మరియు ఆయన మరణమును మరియు దైవత్వమును నిశ్చయపర్చుచుండిన దైవికమైన పరలోక సూచనలు అన్నీ క్షణాల్లో కనబడి ఇప్పుడు కనబడకుండా అంతమయ్యాయి. ఇద్దరు పురుషులు, యోసేపు మరియు నీకొదేము, యూదుల మహా సభ సభ్యులు, రహస్య విశ్వాసులు, యేసు దేహమును సంపాదించుకొని, ఆయనను పాతిపెట్టుటకు సమీపములో నుండిన సమాధి యొద్దకు, యోసేపు తన కొరకు స్వంతంగా తొలిపించుకున్న సమాధి యొద్దకు మోసికొని వచ్చి, ఆయన దేహమును దానిలో ఉంచారు. వారు త్వరత్వరగాను భక్తిశ్రద్ధలతోను, ఆయన దేహమును పాతిపెట్టారు. దేహమును నారబట్టతో చుట్టి దాని మడతలలో నూట ఏబది సేర్ల యెత్తు సుగంధద్రవ్యములను పోసిన తరువాత, గోరీలో నుండిన చల్లని రాతిపై దానిని ఉంచారు, వారొక పెద్ద రాయిని, సమాధినంతటిని సంపూర్తిగా మూయుటకు సరిపడు ఒక పెద్ద రాయిని, సమాధి ద్వారమునకు అడ్డంగా పొర్లించారు. ఇదంతా కూడ, ఇరువది నాలుగు గంటల వ్యవధిలోనే జరిగిపోయిందంటే అది ఎలా చేయబడిందో నీవూహించుకొనగలవా!

వేదనాత్మకమైన మరణము మరియు పాతిపెట్టబడు ప్రక్రియనంతటిని అనుసరించిన కొందరు స్త్రీలు ఇప్పుడు సమాధిని గాంభీర్యమైనదియు భక్తిపూర్వకమునైన మౌనంతో చూస్తూ దానికి దగ్గరలో కూర్చున్నారు. వారు ఒక ప్రక్క దుఃఖముతో కన్నీరుకారుస్తూ, మరొక ప్రక్క ఆయన మరణము గూర్చి ధ్యానిస్తూ, మౌనంగా, ఎక్కువగా మాటలాడకుండా చూస్తున్నారు. “మగ్దలేనే మరియయు, వేరొక మరియయు, అక్కడనే సమాధికి ఎదురుగా కూర్చుండియుండిరి” అని మత్తయి వ్రాస్తున్నాడు (మత్తయి 27:61). మనోభావావేశము వలన బలహీనులై, నిర్ఘాంతపోయినవారై, దిగ్భ్రమచెందినవారై, శోకసముద్రంలో మునిగిపోయినవారై, వారందరు ఒక చోట కూర్చుండి యేసు పరుండియుండిన రాతి సమాధిని తేరిచూస్తున్నారు.

బహుశ పాశవికమైన నేరము జరిగిందని ఇప్పటికైనా ఏమాత్రమును ఎరుక కాలేదేమో అన్నట్లు, మన ప్రభువు సిలువవేయబడిన పట్టణము మరియు స్థలము, ఇప్పుడు పూర్తిగా నిశ్శబ్దమైపోయాయి. అస్తవ్యస్తంగా ప్రవర్తించుచుండిన అల్లరి మూక ఇప్పుడు లేదు, గందరగోళమంతా సద్దుమణిగింది, మరియు మూలుగులు నిశ్చలమైన నిర్వాణ నిద్రలో కలిసిపోయాయి. అలుముకొన్న అంధకారము ఆ తరువాత తొలగిపోయింది, కానీ అంధకారము మరలా శుక్రవారం సాయంకాలము మొదలుకొని సబ్బాతు దినము మొదలగు వరకు అలుముకొననై యున్నది. ఈ స్త్రీలు, అక్కడే కూర్చొని వారి యజమానుని యెడల వారికి గల ప్రేమానురాగములను వ్యక్తంచేస్తూ జరిగిన దాని గూర్చి ఎంతో కొంత అవగాహన చేసుకొనవలెనని ప్రయత్నిస్తూ కూర్చొని చూస్తూవున్న వీరు, వారి జాగరణను ఇప్పటికి వదిలిపెట్టవలసి యుండును.

మనము కూడ, ఆయన మరణము గూర్చి మనకు క్రొత్త నిబంధనలో నుండి తెలియుచున్నదని తెలిసియుండి, సమాధిని చూస్తూ, దానంతటినిబట్టి మతిపోయినట్లయి బీభత్సమంతటినిబట్టి భయపడిపోయి, ఈ స్త్రీలకు ప్రక్కలోనే కూర్చొని ఉన్నామని ఊహించుకొందాము. అలాంటప్పుడు మన ఆలోచనలు, మన ధ్యానములు, మరియు మన అంతరంగ అవలోకనములు ఏమైయుండగలవు?

*మనము చూస్తూవున్నదంతా నిజమని రూఢిపర్చుకొనుటకు, మనము జరిగినదాని చేత ఉక్కిరిబిక్కిరయ్యేవారము.* మనము అల్లంత దూరాన ఉన్న ఆ సమాధిని చూస్తూ ఉండగా, ఆ నాడు జరిగినదానంతటి గూర్చి మనము అలోచిస్తుంటాము.

మనలో ఏ ఒక్కరమైనను సిలువమరణమంటే ఎలా ఉండిందో ముందుగానే మన కంటికి ఎదురుగా ఉన్నట్లు ఊహించుకొనుటకు మొదలుపెట్టలేము. యేసు అనుభవించుచుండిన శ్రమలను, అమానుషత్వమును, క్రూరమైనది, నిదానమైనది మరియు వేదనాత్మకమైన మరణమును గమనిస్తూ, మనము సిలువ యెదుట నిలువబడియుండినట్లయితే, మనము చూచుచుండిన దృశ్యము చేత మన అత్మలు నలుగగొట్టబడి చూర్ణమైపోయి విధ్వంసమయ్యేవే. మనము అనుభవములేనిది, రక్తసిక్తమైనది, సమూలంగా గ్రహించలేనిదైయుండిన జీవితము యొక్క ఒక పార్శ్యమును చూచియుందుము. దీనంతటిని మించి, మతనిష్ఠగలవారని ఏ మతమునకు చెందనివారని భేదము లేకుండా అందరును అవలంబించిన నిర్దాక్షిణ్యమైన చర్యలను మరియు ఘాతుకమైన రూపకల్పనలను చూచి మనము నిశ్చేష్టులమైపోదుము. యేసు చేసిన పరిచర్య, చూపిన ప్రేమ, సవివరంగా బోధించిన రక్షణ మార్గము పట్ల వారు ప్రతిస్పందించిన రీతిలో ఈ మానవులు ప్రవర్తిస్తారని ఎవరైనా ఎప్పుడైనా

అనుకొనియుంటారా?

మనము సమాధిని చూస్తూ కూర్చొని యుండగా, యేసునకు మనలను రక్షించుటకు దేవుని చేత పంపబడినవానికి, భయభీతితో, లోకము చేసిన దాని గూర్చిన పీడకలతో, మన మనస్సులు గిరగిరా తిరిగిపోతాయి.

*అలా కూర్చోని సమాధిని గమనించుచుండగా, అయన మరణమును గూర్చి సత్యమును ఎరిగియుండి, దీనంతటి అర్థమేమైయుండునో యని మనము ఖచ్చితంగా ధ్యానించుదుము.* మనము ప్రశాంతమైన మనస్సుతో మన రక్షకుడు నిదురించుచుండిన చోటును చూచినప్పుడు, మనము ఆయన మరణములో గల దైవికమైన సంకల్పమును మరియు జరిగినదంతా విస్తృతంగా పరిణమింపజేయు బహుముఖ పర్యవసానములను మన మనస్సుల్లో భయభక్తులతో పునసమీక్షించుదుము.

యేసు మరణించుటకు వచ్చాడు. మానవుడు ఆయనకు ఏమిచేయనై యుండెనో అదంతా ఆయనకు తెలియును. దీని గూర్చిన వివరాలను ఆయన యెరూషలేమునకు చివరిసారి వెళ్లక మునుపు ఆయన తన అపొస్తలులకు అనేక పర్యాయములు విశదీకరించి తెలియజెప్పాడు. మున్ముందు ఏమి జరుగనై యుండెనో దానిని యేసు తన అపొస్తలులకు వివరించిన సంబంధిత ఒక సన్నివేశాన్ని మార్కు నివేదిస్తున్నాడు.

> అప్పుడాయన మరల పండ్రెండుగురు శిష్యులను పిలుచుకొని, తనకు సంభవింపబోవువాటిని వారికి తెలియజెప్పనారంభించి, "ఇదిగో మనము యెరూషలేమునకు వెళ్లుచున్నాము; మనుష్యకుమారుడు ప్రధాన యాజకులకును శాస్త్రులకును అప్పగింపబడును, వారాయనకు మరణశిక్ష విధించి ఆయనను అన్యజనులకప్పగించెదరు. వారు ఆయనను అపహసించి, ఆయనమీద ఉమ్మివేసి, కొరడాలతో ఆయనను కొట్టి చంపెదరు; మూడు దినములైన తరువాత ఆయన తిరిగి లేచునని వారితో చెప్పెను" (మార్కు 10:32బి-34).

ఆయన అపహసింపబడును, ఆయన మీద ఉమ్మివేయబడును, ఆయన కొరడాలతో కొట్ట బడును మరియు చంపబడునని మన ప్రభువు ముందుగా సూచించాడు. మతసంబంధమైన మరియు రాజకీయ అధికారులు యేసు యెడల చూపిన నాలుగు కోణముల ప్రతిస్పందన ఇక్కడ కనబడుచున్నది. ఆయనను సిలువవేసిన ప్రధాన యాజకులు, శాస్త్రులు, మరియు అన్యజనులు ఇలా ఉన్నారని ఆయన వారిని వర్ణించాడు. ఆయన పేర్కొనిన ప్రతి వివరము సరిగ్గా ఆయన చెప్పినట్టుగా నెరవేరినది.

ఏమి జరుగునైయుండినదో యేసు మనకు చెప్పుట మాత్రమే కాదు, కానీ అది ఎందుకు జరుగబోతున్నదో కూడ ఆయన మనకు బయలుపర్చాడు. ఆయన మరణము ఆయన మన కొరకు ఏమేమి చేయుచుండెనో యను ప్రత్యక్షతయై యుండినది గనుక అది మానవులు ఆయనకు ఏంచేశారో అను ఒక నాటక ప్రదర్శనము పంటిది కాదు. ఆయన మరణము ఆయనను వెంబడించువారి నిమిత్తమైన విమోచనా క్రయధనమని ఆయన దానిని వర్ణించాడు (మత్తయి 20:28). ఆయన రక్తము మన పాపముల క్షమాపణ నిమిత్తమైనదై యున్నదని దానిని చిత్రీకరించాడు (మత్తయి 26:28). ఆయన గొఱ్ఱెల కొరకు తన ప్రాణము పెట్టుచున్నాడు (యోహాను 10:11). "నేను గొఱ్ఱెలకు మంచి కాపరిని; మంచి కాపరి గొఱ్ఱెల కొరకు తన ప్రాణము పెట్టును" అని ఆయన చెప్పాడు.

దేవుని నిత్య సంకల్పములో యేసు మరణము లోక పాపముల పరిహారార్థమైన

బలియాగమై యుండుట ప్రధానాంశమై యున్నది. మనము సమాధిని చూస్తుండగా, ఈ క్రింది ఆలోచనల చేత మనము నిస్సందేహమగా నిశ్చేష్టులమైపోదుము.

*మన కళ్లు సమాధిని సర్వేక్షణ చేయునప్పుడు, యేసును వెంబడింపవలెనను లోతైన తీర్మానములు తీసికొనునట్లు మనము బలవంతము చేయుబడుదుము.* మన హృదయాంతరాళములలో, ఇలా చేయునట్లు యేసు మరణము మాత్రమే మనలను బలవంతముచేయగల శిష్యత్వమునకై మనము మన జీవిత నిబద్ధతను చేయుచున్నాము తీర్పులు, కొరడా దెబ్బలు, సిలువ మరియు యేసు మరణముతో సంబంధము కలిగియున్న ఇతర సంఘటనలు అందరనీ ఆకర్షించుకొను శక్తి కలిగియున్నవి; వాటిలో దైవికమైన ప్రేమ యొక్క కట్టుబాటు కలదు. "నేను భూమి మీద నుండి పైకెత్తబడినయెడల అందరిని నాయొద్దకు ఆకర్షించుకొందును" అని యేసు చెప్పాడు (యోహాను 12:32). సమాధి యొద్ద మనము ఈ ఆకర్షణా శక్తిని అనుభూతి చెందుదుము.

దుఃఖము, ప్రేమ, అవగాహన, మరియు పశ్చాత్తాపముతో త్రోయబడినవారమై, మనము మన హృదయాలను మన కొరకు మరణించినవాని నిమిత్తము నిరంతరము నిలిచియుండు సేవగా నిబద్ధత గావించుకొనుచున్నాము.

మనము కదలకుండా మెదలకుండా నిలువబడుచు కూర్చుండాల్సిన రెండు స్థలాలున్నాయి – సిలువ చెంత మరియు సమాధి ప్రక్కలో, ఒక స్థలంలో మనము నిలువబడియుంటాము మరియు మరొక స్థలంలో కూర్చోని యుంటాము. సిలువ యొద్ద ఉన్నప్పుడు ఆయన ఏంచేశాడో మనము చూస్తాము. రక్తము ఎర్రగా ఉన్నది మరియు ఆవేదన విదితముగా నున్నది. సమాధి యొద్ద ఉన్నప్పుడు ఆయన చేసిన కార్యమును ధ్యానిస్తాము. పరావర్తన పర్యాలోచన గంభీరమైనదిగాను జ్ఞాపకాలు తాజాగాను ఉన్నవి. సమాధి యొద్ద ప్రశాంతత మరియు భక్తిభావమును కనుగొందుము, సంభవించినదాని గూర్చి మనస్సును లగ్నము చేసి సుదీర్ఘంగా ధ్యానించుటకు అది సరిగ్గా సరిపోవు స్థలము. మనకు సిలువ మరియు సమాధి కూడా ఆవశ్యకమై యున్నవి. మనము సిలువ దిగువన నిలుచుండి యున్నప్పుడు దానిని చూచుట మన విధ్యుక్త ధర్మమై యున్నది, తప్పదు మరియు మనము సమాధి ప్రక్కలో కూర్చోనియున్నప్పుడు దాని అర్థమును ధ్యానించుట అగత్యమైన అంశమై యున్నది.

❖•❖•❖

*సేవింపబడుటకు ఆయనకు అర్హమైన రీతిలో మనము ప్రభువును సేవింపవలెను ...*
*మూల్యము నెంచక, ఆయన నిమిత్తము పోరాడవలెను.*
*గాయముల నెంచక, ఆయన నిమిత్తము పోరాడవలెను.*
*అపరిమితమైనదొతుందని ఆలోచింపక, ఆయన సంకల్పమును మన స్వప్నముగా చేసిగొనవలెను.*
*విశ్రాంతిని విరమించుచు సెలవులను అడుగక, ఆయన పనులలో పాటుపడవలెను.*
*ఆయన చిత్తమును నెరవేర్చుచున్నామను ఎరుక తప్ప, ఏ ప్రతిఫలమునైనను ఆశింపక, ఆయన కొరకు జీవించవలెను.*